విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, జూలై 2024

అనంత జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశ వ్యాప్త కార్యక్రమంలో బాగుగా గురువారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలబంద్ అనంతపురం జిల్లాలో విజయవంతంగా జరిగిందని ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆటకు స్వస్తి చెప్పాలన్నారు. అనంత జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయ వంతం చేసినందుకు జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులకు, కార్య కర్తలకు కుళాయిస్వామి కృతజ్ఞతలు తెలిపారు. నిట్ పరీక్షను రద్దు చేయాలనే నినాదంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలనే నినాదం వీదివీదిన మారుమ్రోగిందని అదేవిధంగా ప్రజలు, విద్యా సంస్థల యాజమాన్యాల నుండి సంపూర్ణ మద్దతు లభించడం విశేషమన్నారు. ఐక్య విద్యార్థి సంఘాలు చేపట్టిన ఉద్యమం నిట్ రద్దు అయ్యో వరకు కొనసాగుతుందని కుల్లాయిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్: నీట్ పరీక్షను పరీక్షను రద్దు చేయాలని గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కళ్యాణదుర్గం పట్టణంలో విజయవంతం అవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నిట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తా ఉన్న కేంద్ర ప్రభుత్వం వారి పైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా చేస్తున్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు కానీ రాష్ట్ర ప్రభుత్వం నిట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్రప్రభుత్వం పైన పోరాటం చేయాలని తెలిపారు. నీట్ పరీక్షను నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు నవీన్, సిద్దు, పట్టణ అధ్యక్ష శివమూర్తి, హర్షవర్ధన్, ఉపాధ్యక్షులు అజయ్, మధు, పవన్, సహాయ కార్యదర్శి శ్రీహరి, బాలులు పాల్గొన్నారు.

జెఎన్టియుఏ: నీట్ పరీక్షను రద్దు చేయాలని గురువారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ అనంతపురం లో విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వరమేష్ ఎన్ఎస్యుఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనుమల నరేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలాం విఎస్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఏపీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టే నిట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని, బహిరంగంగా చెప్తా ఉన్న కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదు తక్షణమే ఏపీ ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన పోరాటం చేయాలని తెలిపారు. నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షను ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు రమణయ్య, ప్రతిభా భా రతి, మంజునాథ్, ఉమా మహేష్, వంశీ, హరిక్రిష్ణ, సోము, నాని, ఓబులేష్ ,బాలకృష్ణ, పవన్, రారాజు, హరికృష్ణ పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలకు ఎస్సీఐ మాగో ర్యాంకింగ్

విశాలాంధ్ర–జెఎన్టియుఏ: మదనపల్లె ఇన్స్టిట్యూట్ఆఫ్ టెక్నాలజీ.. సైన్స్‌కు ప్రపంచస్థాయిలో ప్రఖ్యాత కళాశాలల జాబితాలో స్థానం సంపాదించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. యువరాజ్ పేర్కొన్నారు. ఎస్.సి.ఐ. మాగో ఇన్స్టిట్యూషన్స్ ర్యాంకింగ్‌ల్లో ఈఘనత సాధించినట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయిలో నాణ్యమైన జర్నల్‌లు, పేటెంట్ల ఆధారంగా 2024కి విద్య, పరిశోధనా సంస్థలకు ర్యాంకింగ్‌లను ప్రకటించింది. రీసెర్చ్ ల్యాబ్‌లు, ఐఐటిలు, ఎన్ఐటిలతో సహా ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్‌ల జాబితాలో మిట్స్ కు స్థానం లభించిందని ఆయన అన్నారు.ప్రపంచస్థాయిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో 3,573స్థానం, ఎనెర్జి విభాగం 1,165 స్థానం, ఇంజనీరింగ్ విభాగంలో 3,688 స్థానం, గణిత విభాగంలో 1,880 స్థానంతో పాటుగా ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీలో 2,160 స్థానం లభించిందని ఆయన వివరించారు. రాష్ట్రం నుంచి కేవలం 6 కళాశాలలుండగా అందులో మిట్స్‌కళాశాల ఒకటన్నారు. ప్రపంచస్థాయిలో ప్రఖ్యాత గాంచిన మిట్స్ కళశాల ఘనతకు ప్రోత్సహించిన కళాశాలప్రిన్సిపాల్ డా.సి.యువరాజ్‌కు, ఆర్అండ్ డీ అడ్వైసర్ డా.తులసిరామ్ నాయుడుకు అసోసియేట్ డీన్ ఆర్అండ్‌డీ డా.శివయ్యకు అధ్యాపకులు, విద్యార్థులకు కళాశాల కరెస్పాండంట్ డా.ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి అభినందించారు.

కృత్రిమ గర్భధారణ కోసం ఉచిత వైద్య శిబిరం–పశు వైద్య అధికారిణి

విశాలాంధ్ర–రాప్తాడు: పాడిఆవుల్లో 90 శాతం ఖచితత్వంతో దూడల పుట్టుక కోసం లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడానికి మంచి ఎన్నిక పశువులు పరీక్షించడానికి ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని పశు వైద్య అధికారిణి సోమేశ్వరి నిర్వహించారు. మండలంలోని బోగినేపల్లి గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరానికి గురువారం పశుసంవర్ధక శాఖ డీడీ డాక్టర్ సుధాకర్, ఏడీ డా. ప్రకాష్ హాజరై వైద్యం చేయడంతో పాటు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. డాక్టర్ సోమేశ్వరి మాట్లాడుతూ రూ. 500 చెల్లిస్తే పెయ్య దూడలను పొందే సూదులను ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. అదేవిధంగా రెండు సూదులు వేసినా గర్భం దాల్చకపోతే రూ.500, పొరపాటున కుర్ర దూడ పడితే రూ.250 వాపస్ ఇస్తామన్నారు. చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకురాని లాంటి 41 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. మరో 41 పశువులకు నట్టల నివారణ మందులు తాపారు. సాధారణ కేసులు 11 పశువులను పరీక్షించి వైద్యం చేశారు. పశువులకు సరైన పోషణ కోసం పచ్చి మేత, దాణాలతోపాటు కొండ చిగురాకు, మునగాకు, కరివేపాకు, మొలకెత్తిన పెసలు, ఉలవలు, సజ్జలు, రాగులు మేపినట్లయితే, హార్మోన్స్ లోపం, పోషకాహార లోపాలు లేకుండా త్వరగా చూలు

విద్యార్థులకు డయేరియా వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర–బొమ్మనహాల్: మండలంలోని దేవగిరి క్రాస్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ డయేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కుని భోజనం చేయాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈగలవాలిన ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల డయేరియా సంభవిస్తుందని తెలిపారు. గ్రామంలో డయేరియాపై ర్యాలీ నిర్వహించారు.

ఎంసెట్ హెల్ప్ లైన్ సెంటర్‌ను పరిశీలన

విశాలాంధ్ర–జెఎన్టియుఏ: జవహార్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఏపీ ఈఏపీ సెట్ హెల్ప్ లైన్ సెంటర్‌ను సందర్శించిన గురువారం ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య యస్. వి. సత్యనారాయణ పరిశీలించారు. హెల్ప్లైన్ సెంటర్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, సౌకర్యాలతో పాటుగా హెల్ప్ లైన ప్రక్రియను ఏవిధంగా జరుగుతున్నదని డైరెక్టర్ అఫ్ అడ్మిషన్ ఆచార్య ఆర్. కిరణ్మయిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఆచార్య జి.వి.సుబ్బారెడ్డి, పీఆర్వో డా. ఎం. రామశేఖరరెడ్డి, వేణుగోపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన స్వర్ణకారుడిగా పనిచేసే గిరీష్ కిడ్నీ తో బాధపడుతున్న విషయాన్ని ఎన్నికల మునుపు మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రెహమాన్ ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గురువారం ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే సురేంద్రబాబు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించి నమ్మకాన్ని నిరూపించుకున్నారు. కిడ్నీ బాధితులతో స్వయంగా వీడియో కాల్‌లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

మన్యం వీరుడు అల్లూరిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి–జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు ఏపీలో పుట్టడం, అందులోనూ మన తెలుగువాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమన్నారు. గతంలో తాను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, పార్వతీపురం వివిధ గిరిజన ప్రాంతాల్లో పనిచేయడం జరిగిందని, అందులోనూ అల్లూరి తిరిగినప్రాంతాల్లో సందర్శించడం జరిగిందన్నారు. గిరిజనులు అంటే కొండ ప్రాంతాల్లో నివసించేవారని, వారు చెట్లు, అడవి సంపదను దైవంగా భావిస్తారని తెలిపారు. గిరిజనుల కోసం వివిధ కొండప్రాంతాల్లో నివసించే వారిని కలవడం జరిగిందని, మారుమూల కొండ ప్రాంతాల్లో వెల్లివారికి కుల ధ్రువీకరణ పత్రాలు అందజేశామని, దీంతో వారికి ప్రభుత్వపరంగా,ప్రైవేటుపరంగా వివిధ పథకాలు, లాభాలు వారికి అందాయని తెలిపారు. ప్రతిఒక్క అధికారి, విద్యార్థులు అల్లూరి స్పూర్తితో వెనుకబడిన కులాల వారికి తమ వంతు సహాయం సహకారం అందించాలని, తద్వారా సమాజంలో వారు మెరుగైన స్థితికి చేరుకునేలా కృషి చేయాలన్నారు.హాజరైన పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ బహు మతులు అందజేశారు.

ఎమ్మెల్యే దగ్గుబాటి కార్యాయలంలో...

బ్రిటీష్ వారిపై మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు పోరాటం నేటి యువత తెలుసుకోవడం ముఖ్యమని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. టీడీపీ కార్యాలయంలో విప్లవయోధుడు అల్లూరి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నాయి.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో..

స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అన్నారు. బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అని, సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు.

అనారోగ్యంతో సీనియర్ కళాకారుడు మృతి

సంతాపం తెలిపిన సీపీఐ తాలూకా కారదర్శి జే. మల్లికార్జున

విశాలాంధ్ర–కూడేరు: శ్రీసంగమేశ్వర నాటక కళాసమితి మండల కార్యవర్గ సభ్యులు పెద్దలు గుండం చిన్న ఓబులేసు అంతరంగ గ్రామ నివాసి సీనియర్ కళాకారు డైనఓబులేసు బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీపీఐ తాలూకా కార్యదర్శి జే. మల్లికార్జున ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంగమేశ్వర నాటకళా సమితి సభ్యులు, సీనియర్ కళాకారులు ముట్టాల శ్రీరాములు, బాట వెంకటేశులు, గంప సంగప్ప, ప్రధాన కార్యదర్శి కురుగుంట మల్ల రాయుడు, టైలర్ వెంకటేశులు, కాసిము మల్లికార్జున, ఆదినారాయణ, ఆవుల రామాంజనేయులు, ఆవుల దానిమీక అరవకూరు ఈశ్వరయ్య, ఆంజనేయులు, హనుమంతప్ప, ఆవుల పెద్ద ఓబులేసు, రమేష్, డ్రామా హార్మోనిస్టులు గోవిందప్ప, శ్రీ హరి, విశ్వనాథ్, ఆంజనేయరాజు, బాబు, ఎర్రిస్వామి, కళాకారులు గుండం చిన్న ఓబులేసు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. కళామతల్లి ముద్దుబిడ్డ అయినా ఓబులేసు కళారంగానికి దూరమవడం కళాకారులందరూ కూడా విషాద హృదయంతో నివాళులర్పించారు.

టీడీపీ కార్యకర్తల్లో నిరుత్సాహం

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్: స్థానిక ప్రభుత్వ వసతి గృహం నందు గురువారం ఆకస్మికంగా జరిగిన పరిణామాలతో వార్డు ఇన్చార్జిలు, మాజీ టీడీపీ కౌన్సిలర్లు, కార్యకర్తలు ఆశ్చర్యపోయారు. వైసీపీ కౌన్సిలర్లు, వైస్‌చైర్మన్‌తో సహా 16 మంది స్థానిక ఎమ్మెల్యే కల్వా శ్రీనివాసులుతో భేటీకావడంతో కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకొంది. వార్డు ఇన్చార్జిలు, కార్యకర్తలు మాట్లాడుతూ కొన్నేళ్లుగా మాకు, మాపార్టీకి, కష్టాలు పెట్టి తీవ్రఇబ్బందులకు గురి చేసిన వైసీపీ కౌన్సిలర్లుకలవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిందని మా బ్రతుకులు బాగుపడతాయని ఆశతో ఉన్న మాకు నిరుస్తాహం మిగిలిందన్నారు. అయితే వైసీపీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి పట్టణ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపామని వారు పేర్కొన్నారు. వారు కలిసిన వెంటనే వార్డు ఇన్చార్జిలు, పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ వసతి గృహం వద్దకు చేరుకున్నారు.

ఎమ్మెల్యే సురేంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం జడ్‌పీటీసీ ప్రభావతమ్మ వైసీపీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. గురువారం పట్టణంలోని ప్రజావేదికలో ఆమె ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీకండువా కప్పు కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని పోలవరం, అమరావతి, 114 చెరువులకు నీరు అందించడమే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన టీడీపీ తోనే వీటిని పూర్తి చేస్తారని నమ్మకంతోనే పార్టీ మారానని ఆమె అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఘనసన్మానం

విశాలాంధ్ర–శింగనమల: రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ని మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ నివారి స్వగృహంలో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కలసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పవిద్యాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బండి పరశురాం, అనంతపురం పార్లమెంటుబీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరశురాం, శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి, పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ గౌస్, యూనిట్ ఇంచార్జ్ ప్రకాష్ రాయల్, రంగస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge, Dharmavaram

Bet:-
IP 39/2022
K. Sudhakar .... Petitioner
And
Dasari Adinarayana And 56 others
... Respondents
Notice to Respondants No. R3 and R5
R3- Ukkisala Mallikarjuna s/o Narappa age about 50 years, Hindu
Residing at D.No.5/117, Sanjay Nagar, Dharmavaram
R5- Bandi Narayana Swamy S/o Not known, aged about 55 years, Residing at D.NO. 7/739-2, Geetha Nagar, Dharmavaram.

పై కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 25-07-2024వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల పైకేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరుకు)

G. Naga Raju
Advocate
Dharmavaram
Cell No 9985831695

ప్రజలు లేని సామాజిక తనిఖీ ప్రజావేదిక..వేదికేనా..!

- సమావేశంలో ఖాళీ కుర్చీలు దర్శనం
- అధికారులతో మాత్రమే నామమాత్రంగా జరిగిన ప్రజా వేదిక సమావేశం

విశాలాంధ్ర–శింగనమల: శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. నామమాత్రం గా జరిగిన ప్రజా వేదిక సమావేశానికి అధికారులు మాత్రమే హాజరైనారు, 2023-24 సంవత్సరంలో జరిగిన ఉపాధి కూలీలు పనిచేసినటువంటి పనులుసామాజిక తనిఖీ బృందాలకు ఖర్చు 72000 కాగా గ్రామాలలో ఎక్కడో ఒక చోట కూర్చొని తనిఖీ రికార్డులు పుట్టించుకొని , గ్రామ సమావేశాల్లో ఒక రూమ్ లో కూర్చుని కావలసిన వారిని పిలిపించుకొని తనిఖీ చేసినట్లు రికార్డులుచదివి, పనులు చేసినట్లు బిల్లులు అయినట్లు నివేదికలు తయారు చేసుకొని ఓపెన్ ఫోరం ప్రజావేదిక సమావేశంలో అధికారులకు నివేదికలు చదివి వినిపించారు. ఈ ప్రజా వేదిక సమావేశంలో ప్రజలు గాని ఉపాధి కూలీలు గాని లేకుండా అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు మాత్రమే సమావేశం నిర్వహించారు, ఇలాంటి సామాజిక తనిఖీ ప్రజావేదికలు నిర్వహించడం వల్ల ప్రజాధనం వృధా అంటూ ప్రజలు వాపోతున్నారు, మండల వ్యాప్తంగా గ్రామాల వారీగా ఉపాధి కూలీలు చేసిన పనులకు రికవరీ 74500రూపాయలు, అపరాధ రుసుములు 36000 రికవరీ చేశారు,సమాచారం కూడా అధికారులు సక్రమంగాఇవ్వకపోవడం, దీన్నిబట్టి చూస్తే అధికారులందరూ కుమ్మక్కయ్యారనిపిస్తుందని ప్రజలు వాపోతున్నారు, ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ప్రజా వేదిక కార్యక్రమం ఒకటిన్నర గంట కే ముగించారు, సమావేశం ఇంత దారుణంగా జరిగిందంటూ ప్రజలు వాపోయారు. గ్రామాలలో 2014 సంవత్సరం చేసిన పనులతోనే ఆ పనులకు బిల్లు చేసి మొత్తం ఎక్కడ కూడా ఏ పని కరెక్ట్ గా చేసిన దాఖలాలు లేవంటూ వాటిని దాచిపెట్టి చేసినట్లు ఎం బుక్కులు తయారుచేసిప్రజా ధనమంతా నీరుగార్చారని ప్రజల వాపోతున్నారు, సామాజిక తనిఖీ బృందం కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా తయారైందని ప్రజల కోసం లాడుతున్నారు.

In the Court of the Senior Civil Judge, Dharmavaram

Bet :
EP 4/2024 OS 22/2023
D. Venkataramana....D. Hr / Petitioner
And
T.S.Ijaj Ahamad...J.Dr / Respondent
Notice to JDr
JDr:T.S. Ijaj Ahamad
S/o T.S. Allabakash, D. No.17/551, Gandla Veedhi, Dharmavaram.

పై కేసులో J.Dr అయిన మీ హాజరు నిమిత్తము12.07.2024వతేది ఉదయం 10 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా కానీ వకీలు ద్వారా కానీ పై కోర్టులో ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడలపై కేసు మీ పరోక్షమున తీర్మానించెదురు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

G. Naga Raju
Advocate
Dharmavaram
Cll No. 9985831695

డంపింగ్ యార్డు అవినీతి లెక్కలు తేలుస్తాం– అనంత అర్బన్ ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎన్నికలు ముగిసాయి. అక్కడితోనే రాజకీయాలు కూడా ముగిసాయి ఇక ఆ పార్టీ ఈ పార్టీ అన్న బేధాలు లేవు అందరం కలసి అభివృద్ధి పై ఫోకస్ చేస్తామని అంటున్నారు ఎమ్మెల్యే దగ్గుపాటి. ఎమ్మెల్యే అయ్యాక తొలిసారి దగ్గుపాటి ప్రసాద్ అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయానికి వెళ్లారు. ఇక్కడ పలువురు నాయకులు, అధికారులు ఆయన పూలహారాలు వేస్తూ, పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఇటు వైసీపీ మేయర్, డిప్యూటీ మేయర్లు, అలాగే అధికారులు కూడా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అంతా కలసి నగరంలో సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డంపింగ్ యార్డు రీసైక్లింగ్ లో చాలా అక్రమాలు జరిగాయని.. డిప్యూటీ మేయర్ కొగటం ప్రస్తావించగా దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. కచ్చితంగా దీనిపై విచారణ జరుగుతుందని బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో చాలా సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని వీటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించినట్టు చెప్పారు. నిన్నటి వరకు ఎన్నికలు, రాజకీయాలు ఉన్నాయని.. ఇక నుంచి అందరం కలసి అభివృద్ధి పై ఫోకస్ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా నగరంలో డ్రైనేజీ, చెత్త సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. డంపింగ్ యార్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీరు వంటి సమస్యలు ఉన్నాయని.. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. పాలకవర్గంతో పాటు అధికారుల సహకారంతో నగరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు.

రాజధాని అమరావతి నిర్మాణానికి ఆర్థిక సాయం

టీడీపీ నాయకులను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర–రాప్తాడు: ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి నిర్మాణానికి చెన్నేకొత్తపల్లి, అనంతపురం రూరల్ మండలానికి చెందిన టీడీపీ నాయకులు అనంతపురంలోని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసు నీత క్యాంపు కార్యాలయానికి గురువారం వచ్చి రూ. 40వేలు అందించారు. పరిటాల సునీతకు ఈసాయం అందించారు. వీరిని పరిటాల సునీత అభినందించారు. జగన్ ఏపీ ప్రజలకు గతంలో రాజధాని లేకుండా చేశారని.. ఇప్పుడు చంద్రబాబు సీఎం అయిన తర్వాత మళ్లీ మనకు అద్భుతమైన రాజధాని నిర్మాణమవుతుందన్నారు. ఇప్పటికే ఈ రాజధాని నిర్మాణం కోసం ఎంతో మంది సాయం చేస్తున్నారని..ఇది అభినందనీయమన్నారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా ఏ.పి.ఎం.ఐ.పి పిడి సుదర్శన్, మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సత్యసాయి జిల్లా కన్వీనర్, ననసకోట, పేరూరు, గుండుమల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ గౌరవపూర్వకంగా పరిటాల సునీతను కలిశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, జూలై 2024

ఐక్య విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ విజయవంతం

స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించిన ప్రైవేట్, కార్పోరేట్ విద్యాలయాల యాజమాన్యం

విశాలాంధ్ర-ధర్మవరం: నెట్, నీట్ రాసినటువంటి విద్యార్థులకి న్యాయం చేయాలి అని, కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతం కావడం జరిగిందని ఐక్య విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి పేర్కొన్నాయి. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నాను నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తదుపరి పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి నిరంజన్ యాదవ్ ఏపీ ఎస్సీ జిల్లా కార్యదర్శి పోతులయ్య పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర, ఎన్ ఎస్ యు ఐ గణేష్ , ఏపీ ఏ ఎస్ ఎఫ్ శివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పజెప్పాలని, పిహెచ్ డి అడ్మిషన్ల కోసం తప్పనిసరి నెట్ విధానాన్ని తొలగించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ధర్మవరం పిడిఎస్యు పట్టణ కార్యదర్శి సుకృత్ పట్టణ అధ్యక్షులు నందకిషోర్ ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు నంద , ఆదర్శ్, అస్లాం, బన్నీ, కార్తీక్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.
పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి నిరంజన్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ గణేష్, ఏపీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నిట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి రూ.30 లక్షలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెబుతున్న కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు నంద, కార్తిక్, పురుషోత్తం, , అస్లాం, బన్నీ ,విజయ్, యాసీన్, మురళి, సుకృత్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి: నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు

చేయాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొన్నారు. నీట్ పరీక్ష లీకులకు కారణమైన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని,దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యా రంగ సమస్యలపై,నీట్ పరీక్షల అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాబ్ జాన్, ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షుడు నరసింహ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకుడు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు రూరల్: మండల వ్యాప్తంగా విద్యాసంస్థల

బంద్ విజయవంతమైందని నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి, నీట్ పరీక్ష లీకులకు కారణమైన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలి, దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యా రంగసమస్యల పై, నీట్ పరీక్షలలో అవకతవకలపై 4వ తేదీన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని చిలమత్తూరు మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు జగదీష్ , ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, మనోజ్, విగ్నేష్ తెలిపారు.

కొత్తచెరువు: విద్యార్థుల సమస్యలపై దేశవ్యాప్తంగా

ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలు బందుకు పిలుపునివ్వడంతో మండల వ్యాప్తంగా బందు నిర్వహించారు. కొత్తచెరువులోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను బందు చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హర్షవర్ధన్, అరుణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యా

రంగసమస్యల పై, నీట్ పరీక్షలలో అవకతవకలపై గురువారంన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ చంద్రశేఖర్, నరసింహమూర్తి, తరుణ్, పవన్, జై చంద్ర, జస్వంత్, నిహాల్, లిఖిత్, హుస్సేన్, షాహిద్, శివ, దేవరాజుతోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి : దేశవ్యాప్తంగా విద్యా సంస్థల బందును విద్యార్థి

సంఘాల నాయకులు పిలుపుమేరకు బంద్ విజయవంతంగా జరిగింది. గురువారం పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలలో విద్యాసంస్థలు మూసి వేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్, కార్యవర్గ సభ్యుడు హరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు హర్షవర్ధన్, అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశంలో 61,885 పాఠశాలలు మూసివేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేశారన్నారు. ఐక్య విద్యార్థి సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈ బంద్ జరిగిందన్నారు. ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని జరిగిన నష్టాన్ని భర్తీ చేసి విద్యార్థుల జీవితాలకు అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ సత్య సాయి భజన మండలి-పాత భజన మందిరం వారు 250 మంది రోగులకు, సహాయకులకు పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ సభ్యులు సాంబశివుడు, ఆచారి, నాగిరెడ్డి, జనార్ధన, అశోక్, కాకుమాని విద్యాసాగర్ లు వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సాయి సేవలో దాతగా డీకే తులసమ్మ వారి కుటుంబ సభ్యులు చేయిచతో ఈసేవా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దాతల సహాయ సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు బాబా ఆశీస్సులతో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీసత్యసాయి భజన మండలి వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరంలాగా మారడమే కాకుండా ప్రతిఒక్కరికి స్ఫూర్తిగా నిలవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు రోగుల తరఫున వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

14న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఈనెల 14వ తేదీ ఆదివారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, పట్టణ, గ్రామీణ ప్రాంత పేదప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈసందర్భంగా వారు సాంస్కృతిక మండలిలో శిబిరం యొక్క కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్ ధర్మవరం,శంకరా కంటి ఆసుపత్రి-, జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీ.శే.లు కలవల సుకన్య జ్ఞాపకార్థం భర్త మురళీధర్, కుమారుడు నాగతేజ, కోడలు శర్వాణి, మనవడు మీహాను,సుకన్య సిల్క్స్-ధర్మవరం వారు వ్యవహరిస్తున్నారన్నారు. శిబిరంలో పాల్గొనే కంటి రోగులు అందరికీ వైద్య చికిత్సలు అందించిన తర్వాత అందులో కంటిఆపరేషన్లకు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్లు,రవాణా ఖర్చులు, అద్దాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ శిబిరానికి వచ్చువారు బిపి షుగర్ ఎక్కువ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని, తగ్గించుకొని, రావాలని తెలిపారు. ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డుల్లో 2 జిరాక్స్ కాపీలు, 3 ఫోటోలు, ఫోన్ నెంబర్‌తో సహా శిబిరానికి రావాల్సి ఉందన్నారు. క్యాంపుకు వచ్చువారు ఈ హెచ్ ఎస్ కార్డు గాని, ఆరోగ్యశ్రీ కార్డు గాని, మిగిలిన ఏ కార్డు కూడా తీసుకొని రావలసిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, నేషనల్ పల్స్ పోలియో చైర్మన్, రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా చైర్మన్ రత్నశేఖర్ రెడ్డి, రమేష్ బాబు శివయ్య శ్రీనివాసరెడ్డి బండారు వెంకటాచలం, పెరుమాళ్ళ దాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేయుటలో ఎంతో సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నదాన కార్యక్రమం చేయుటలో ఎంతో సంతృప్తి సంతోషము ఉందని ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం తెలిపారు. ఈసందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలోని 300 మంది రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా చిరంజీవి మార్తాండ్యానేంద్ర జన్మదినం సందర్భంగా ఈఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలి పారు. ప్రతినెల గురువారం దాతల సహాయ సహకారంతో ఈ అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఆరేళ్లుగా ఈసేవా కార్యక్రమం చేయడం మాఅదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ చేస్తున్న అన్నదాన కార్యక్రమం రోగులకు ఆకలి తీర్చేతతో పాటు ఒక వరంలాగా మారిందని తెలిపారు. ఎంతోమంది పదుల సంఖ్యలో ఆసుపత్రికి వైద్య చికిత్సలకు వచ్చు వారికి ఈ సేవా కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, కార్యాలయ సిబ్బంది, రోగుల తరఫున కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో వై కే శ్రీనివాసులు, సుకుమార్, రమేష్ బాబు, మోహన శేషు, శ్రీధర్, చంద్ర రాయుడు తదితరులు పాల్గొన్నారు.
డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు ఉచితం

ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం పట్టణంలోని బాల యేసు డిగ్రీ కాలేజ్ నందు, డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా, ఈనెల 10 లోగా ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ విద్యార్థులకు చేయబడునని, సమాచారం కొరకు 90003 30018, 90305 01786 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని, బాలయేసు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

డిగ్రీ కోర్సులకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం..

విశాలాంధ్ర- బుక్కపట్నం: మండల కేంద్రంలోని సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులకు డిగ్రీలో చేరేందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మక్బూల్ హుస్సేన్ తెలిపారు. ఈనెల 10వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 96188 53847, 92999 97675, 97011 91552 ఫోన్ నెంబర్లు నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

మొహరం ఉత్సవాల ఆహ్వానం మంత్రికి అందజేత

విశాలాంధ్ర-పెనుకొండ: బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితని పెనుకొండ రహదారులు భవనాల అతిథి గృహం నందు మర్యాద పూర్వకంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి గురువారం కలిశారు. అనంతరం ఈ నెలలో జరగబోవు గూగూడు కుళ్లాయప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని మంత్రినీ ఆహ్వానించారు. గుగుడులో జరిగే మొహరం వేడుకలకు అనేక రాష్ట్రాల నుంచి ప్రజలు విచ్చేస్తున్నందున వారి కనీస అవసరాలు ఏర్పాటు కోసం కొంత నిధులు విడుదల చేయించాలని మంత్రికి విన్నవించారు.

వరి నారుమడుల్లో తెగుళ్లపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-బుక్కపట్నం: వరి నారుమడులో సంభవించు తెగుళ్లు, సస్యరక్షణ పై మండల కేంద్రంలో రైతులకు సత్యసాయి జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సనావుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. నారు మడిలో కలుపు నివారణకు నామిని గోల్డ్ ఏ విధంగా పిచికారి చేయాలి, సస్యరక్షణకు, కీటకరక్షణకు ఏవిధంగా గుళికలు చల్లాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మరియు ప్రధాన పంటల పచ్చ రొట్టి ఎరువులను ఏ విధంగా వాడాలి అనే అంశాలపై సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సతీష్ బాబ, శశిధర్ రెడ్డి, ఆర్ బి కే సిబ్బంది గంగాధర, సుధాకర్ నాయక్,రైతులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి కంటి వెలుగును ప్రసాదించడమే మాలక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరికి కంటి వెలుగును ప్రసాదించడే మే మా లక్ష్యమని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి ఆర్. జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు స్వాతి క్లినిక్ లో ఈనెల 7వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈఉచిత కంటి వైద్య శిబిరం యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ జిల్లా, నేత్రాలయ ఐ క్లినిక్ వారి సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారిచే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా వృద్ధి హెరాం ఫైనాన్స్ మెయిన్ బజార్, ధర్మవరం వారు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో కంటి శుక్లములు గలవారికి ఉచితముగా పరిచయాలు నిర్వహించి అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు నిర్వహించబడునని తెలిపారు. క్యాంపు చైర్మన్గా శ్రీకాంత్ రెడ్డి, ఆప్తాలమిక్ అసిస్టెంట్ గా నాగరాజా ఆచారి నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిబిరమునకు వచ్చువారు ఆరోగ్యశ్రీ కార్డు, ఈహెచ్ఎస్ కార్డు, బ్యాంకు పాస్బుక్,ఆధార్ కార్డు తో పాటు సెల్ నెంబర్‌తో రావాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్‌భాష, రమేష్‌బాబు, బండ్లపల్లి రంగనాథ్, వైకే శ్రీనివాసులు, బాల మాదిశేషులు తదితర సభ్యులు పాల్గొన్నారు.

బీసీ రెసిడెన్షియల్ పాఠశాల అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర-పెనుకొండ : మండల కేంద్రమైన పెనుకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు గురువారం సత్యసాయి జిల్లా బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సమావేశంలో హాస్టల్లో , రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ నెలకొన్న సమస్యలపై చర్చించారు పాఠశాలలో విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం వసతులు ఏర్పాటు చేయాలని అలాగే ఏ విద్యార్థి కూడా ఇబ్బంది పడకుండా చూడాలని పిల్లలను తమ పిల్లలకు భావించి సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో సిబ్బంది చొరవ చూపాలని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో చర్చించి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి సిబ్బందికి తెలియజేశారు.

బాబు పునఃప్రారంభించిన అంబేద్కర్ విదేశీ విద్య పథకంపై హర్షం

హిందూపురం టు అమరావతికి ధన్యవాదాలు స్కూటీ యాత్ర ప్రారంభించిన మక్బూల్ జాన్

విశాలాంధ్ర-గోరంట్ల: ఎన్‌డిఏ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని పున ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి అచ్చం నాయుడు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలకు విదేశీ విద్య ప్రతాతలకు ధన్యవాదాలు స్కూటీ యాత్రలో భాగంగా హిందూపురం నుంచి అమరావతికి హిందూపురం పట్టణానికి చెందిన మగ్బుల్ జాన్ గురువారం ఉదయం స్కూటీ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సకాలంలో స్కాలర్షిప్ల అందక పిల్లలు విదేశీ దూరమయ్యారని ఇదే విషయంపై 2020లో విదేశీ స్కాలర్ షిప్ ల కోసం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్

జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేందుకు హిందూపురం నుండి విజయవాడకు స్కూటీ యాత్రతో వెళ్లి కలవడానికి ప్రయత్నం చేసిన గేటు నుంచి బయటకు పంపించారని,కనీసం విషయం కూడా పట్టించు కోలేదని తెలిపారు,గత ప్రభుత్వ హయాంలో ఎందుకు పనికి రాని జగనన్న విదేశీ విద్య పథకం ఎందుకూ విద్యార్థులకు పనికి రాలేదన్నారు. దీంతో తాను అప్పట్లో నిరాహార దీక్షలు చేశానన్నారు,దీంతో అప్పట్లో చంద్ర బాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్,అచ్చం నాయుడు,నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి జరిగిన అన్యాయం పై తీసుకెళ్లా నన్నారు,దీంతో టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి రాగానే తప్పని సరిగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు, దీంతో ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అంబేద్కర్ విదేశీ విద్య స్కాలర్ షిప్ పథకాన్ని పున ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో విదేశీ విద్యా ప్రదాతకు ధన్యవాద స్కూటీ యాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.
ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని చంద్ర శేఖర్ థియేటర్ నందు ఆమెకు టీడీపీ మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్య దర్శి అజ్మతుల్ల, షారూక్ షర్ ఫుద్దీన్,సాదిక్,మల్లాపల్లి ఫిరోజ్ అహ్మద్, షామీర్ బాషా,సుబ్బరాయుడు, అన్నపూర్ణ హొటల్ ఆదినారాయణ,మహబూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డు ను మరమ్మతులు చేయించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్‌రోడ్డును వెస్ట్ గేట్ రోడ్డును, కమ్మ వారిపల్లి వెళ్లే ప్రధాన రహదారిని మరమ్మతులు చేయించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ నాయకులు గుంతల మయంగా ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు వెస్ట్ గేట్ రోడ్డు కమ్మవారిపల్లి ప్రధాన రహదారిని పరిశీలించారు. అడుగడుగునా గుంతల మయం ఉన్న ఆ రోడ్లను బాగు చేయించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా సత్యసాయి దర్శనార్థం వచ్చే వీవీఐపీలు అనుకూలంగా ఉండేది అన్నారు. అలాగే పెద్ద కమ్మవారి పల్లి కి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం ఏర్పడడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో అప్పటి వైసిపి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చామని అయితే ఆ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రతినెల ఇదే రింగ్ రోడ్డు వయా కమ్మవారిపల్లి మీదుగా పుట్టపర్తి వరకు సత్యసాయి గిరి ప్రదర్శన జరుగుతుందన్నారు. ఆ భక్తులు కూడా ఈ గుంతల మయం అయిన రహదారి ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో ఈ సమస్యను కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ప్రభుత్వం వస్తే తప్పనిసరిగా మరమ్మతులతోపాటు నూతన రహదారి కూడా వేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అయిన పల్లె సింధూర రెడ్డి మరమ్మతులతోతో పాటు అవసరమైన చోట కొత్త రహదారి నిర్మించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి భోగ్గరం శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు మారుతి, ప్రధాన కార్యదర్శి రాము, కూర్మా నాయకులు, నాయకులు రమేష్ బాబు, పవన్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ హిందువులకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పార్లమెంట్ సమావేశాలలో హిందువులను కించపరిచే విదంగా మాట్లాడిన రాహుల్ గాంధీ హిందువులకు క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా పట్టణంలో బిజెపి నాయకులు ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి తదితర నాయకులు మాట్లాడుతూ..హిందువుల పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందువుల పట్ల కాంగ్రెస్ నాయకులు, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు అని అన్నారు. హిందువుల పట్ల కాంగ్రెస్ నిజస్వరూపం బయట పడింది అన్నారు. బాధ్యతగా ఉండాల్సిన ప్రతిపక్ష నేత బాధ్యత రహితంగా మాట్లాడటం సరి కాదు అని హితవు పలికారు. హిందువులను అవమానించడం కూటమి నాయకులకు కొత్త కాదు అన్నారు. రాహుల్ గాంధీ వెంటనే హిందువులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చేనేత సెల్ రాష్ట్ర నాయకులు గుండా పుల్లయ్య,శంకర చంద్రశేఖర్, గిర్రాజు రవి, పుట్లూరు నరసింహులు,కార్తీక్, భక్తవత్సలం, రామ శేఖర్ ,గరుగు మల్లికార్జున, చింత మంజునాథ్, నాగభూషణం,కృష్ణ ప్రసాద్, ప్రదీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన్యం వీరుడి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలోని కే. హెచ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శ్రీ అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది .కళాశాలలో చరిత్ర విభాగం మరియు ఎన్.ఎస్.ఎస్, విభాగము సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లను ఉద్దేసించి ప్రిన్సిపాల్ మాట్లాడుతు మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు అంటేనే బ్రిటిష్ వాళ్లకు చమటలు పట్టెదని,1922 నుండి 1924 వరకు రంపా విప్లవాన్ని నడిపి హింసాయుత పద్దతులద్వార ఆంగ్లేయులను భారతదేశం నుండి తరిమి కొట్టడానికి ప్రయత్నించిన గొప్ప యోధుడు అని తెలిపారు. “మిరపకాయటపా” (ముందు హెచ్చరికగా) పంపి పోలీస్ స్టేషన్‌లపై దాడి చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు అని తెలిపారు. ఇతనికి సాయుధపోరాటంలో గామ్ మల్లుదొర, గాం గంటందొర , అగ్గిరాజుగా పెరు గాంచిన వేగిరాజుసత్యనారాయణ రాజు, పడాల్ మొదలగు గిరిజన వీరులుకూడా సహకరించడం జరిగిందన్నారు. అలగే జీవితంలో ప్రతి ఒక్కరికి ధైర్యం ఉండాలనీ ఐతేనే మనం ముందుకువెళ్లగలం అని అల్లూరి సీతారామరాజు ప్రాముఖ్యతను తెలియచేసారు. ఈ కార్యక్రమం లో చరిత్ర విభాగాధికారి ఎం. భువనేశ్వరి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి గోపాల్ నాయక్, డా.యస్ .చిట్టెమ్మ, ఏ.కిరణ్ కుమార్ , పుష్పవతి, సరస్వతి, ఆనంద్, ఏ. సౌజన్య, హైమవతి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు-గ్రంథాలయ అధికారిణి అంజలి సౌభాగ్యవతి

మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు పాఠకుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గ్రంథాలయ అధికారిని, పాఠకులు, సిబ్బంది, అల్లూరి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అల్లూరి తన ప్రాణమును తెగించి తెలుగుజాతి బిడ్డ, మన్యం వీరుడు అని వారు కొనియాడారు. నేడు అల్లూరి సీతారామరాజును స్మరించుకోవడం మనందరి బాధ్యత అని వారు తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ధర్మవరం శ్రీ సత్యసాయి జిల్లా

O.S.NO :72/15, E.P.NO.14/23

కొత్తనాగన్న గారి పరుశురామి రెడ్డి S/O కేశవరెడ్డి,
మరియు ------- వాది డిక్రీ హోల్డర్

1) బండి వెంకటలక్ష్మి W/O Late బండి ఆది నారాయణ
2) బండి మధుబాబు S/O Late బండి ఆదినారాయణ
3) బండి క్రిష్ణవేణి D/O Late బండి ఆదినారాయణ R/O డోర్ నెం.12-186, గాంధినగర్, ధర్మవరం
4) గిరక వరలక్ష్మి W/O జి.శంకరప్ప, ఎంప్లాయి, డోర్ నెం.7-186, మాధవనగర్, ధర్మవరం టౌన్
5) పసలూరు శాంతి W/O జగదీష్, డోర్ నెం.20-645, లోనికోట, ధర్మవరం టౌన్

ప్రతి వాదులు/ J.D.R లకు సమన్లు జారీ చేయు నిమిత్తం ఇచ్చిన పత్రిక ప్రకటన

ప్రతి వాదుల మీద పై కేసులో పై కోర్టువారు జారీ చేసిన పై డిక్రీని అమలు పరుచునిమిత్తం ప్రస్తుత E.P.ని వేయడమైనది. మరియు మీకు పంపిన కోర్టు నోటీసులు మీకు జారీ కానందున ఈప్రకటన ద్వారా మీకు చట్టప్రకారం నోటీసులు జారీ చేయడమైనది.

కావున పై కనవరచిన J.D.Rలు అయిన మీ హాజరు నిమిత్తం కోర్టు వారి హాజరు నిమిత్తం 11.07.24వ తేదిన ఉ॥ 10.30 గం॥లకు మీరు కోర్టు వారి ముందు హాజరై మీ అభ్యంతరములను తెలుపుకోనవచ్చును. లేని యెడల కోర్టు వారు పరోక్షముగా తీర్మాణం చేయుదురు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి ఉత్తర్వు మేరకు ఈ నోటీసు ఇవ్వడమైనది.

వాయిదా: 11-07-2024

ఇట్లు,
వి.జి. బాలసుందరి,
అడ్వోకేట్, ధర్మవరం
వాది కక్షిదారు న్యాయవాది-ధర్మవరం

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 05, జూలై 2024

యూపీఎస్సీ నిర్వహించే ఈపీఎఫ్ఓ,ఈఎస్ఐసి -2024 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-అనంతపురం: యూపీఎస్సీ నిర్వహించే ఈపీఎఫ్ఓ ,ఈఎస్ఐసి - 2024 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డీఆర్వో జి.రామకృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో యూపీఎస్సీ నిర్వహించే ఈపీఎఫ్ఓ , ఈఎస్ఐసి - 2024 పరీక్షలపై వెన్యూ సూపర్వైజర్లు, లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్, డిఆర్ఓ మాట్లాడుతూ యూపీఎస్సీ నిర్వహించే పర్సనల్ అసిస్టెంట్ ఇన్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) నర్సింగ్ ఆఫీసర్ ఇన్ ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసి) - 2024 పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. యూపీఎస్సీ పరీక్షలను జులై 7వ తేదీన ఆదివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. జులై 7వ తేదీన ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు పర్సనల్ అసిస్టెంట్ ఇన్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) పరీక్ష, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:00 గంటల వరకు నర్సింగ్ ఆఫీసర్ ఇన్ ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసి) పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నిర్వహించే ఈపీఎఫ్ఓ పరీక్షకు 434 మంది అభ్యర్థులు, మధ్యాహ్నం నిర్వహించే ఈఎస్ఐసి పరీక్షకు 2,109 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. జిల్లా కేంద్రంలో 2 వెన్యూ కేంద్రాలలో ఈపీఎఫ్ఓ పరీక్షను, 6 వెన్యూ కేంద్రాలలో ఈఎస్ఐసి పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల కోసం వెన్యూ సూపర్వైజర్ లను, లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లను, రూట్ ఆఫీసర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిటింగ్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రానికి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని, మెడికల్ టీంలు అందుబాటులో ఉంచాలని, ప్రతి కేంద్రాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశం సెషన్ ప్రారంభానికి 30 నిమిషాల ముందు ముగుస్తుందన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకురావడానికి వీలు లేదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి ఏపీఎంఐపీడీ రఘునాథరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, వెన్యూ సూపర్వైజర్లు, లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోరంట్లలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర-గోరంట్ల: హిందూ మతంపై పార్లమెంటులో ఎంపీ రాహుల్ గాంధీ అనవసర వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ గోరంట్ల పట్టణంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నుండి ఇంద్రుల ద్రోహి రాహుల్ హిందువులకు రాహుల్ క్షమాపణ చెప్పాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సర్కిల్ కు వెళ్లి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటన పునరాగం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని హిందువులు ఐక్యత లేకపోవడం వల్లే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వెంటనే ఎంపీ పదవి నుంచి అతనిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారెమ్మ దేవాలయం ఆలయ అర్చకులు దేవి స్వామి, బైసానిశ్రీనివాస్ గుప్తా, బిజెపి నియోజకవర్గ నాయకులు బొట్టు శ్రీనివాసులు,మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వైరింగ్ నరేష్, అన్నపూర్ణ హొటల్ ఆదినారాయణ, జై సింహ, లక్ష్మీనారాయణ,కళ్యాణ్ కుమార్,మహిళా మండలి అధ్యక్షురాలు,న్యాయ వాది రమా పావని రాయల్,ముద్దుకృష్ణ,హరి కృష్ణ, మధుసూధన్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించండి

విశాలాంధ్ర-హిందూపురం : మున్సిపల్ మెప్మా విభాగంలో పనిచేయు ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నేరుగా వారి ఖాతాల్లోకి నెల జీతం వేయాలని, ఆర్పిలందరినీ కొనసాగించాలని గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర చౌదరి కి వినతి సమర్పించారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, గతంలో ఆర్పిలను 2014 నుండి 19 వరకు ఆర్పీలందరూ, అప్పటి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేశారని, ఇప్పుడు కూడా అదే విధంగా మరింత ప్రభుత్వ పథకాలను మెప్మా సంఘాల బలోపేతానికి కృషి చేస్తారని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే కు తెలపాలని కోరారు. సురేంద్రచౌదరి మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ద్వారా సంబంధితశాఖ మంత్రి వర్యలకు సమస్యని తీసుకువెళ్తామని తెలిపారు. తమ ప్రభుత్వం కార్మికులు ఇతర ఉద్యోగస్తుల పట్ల కక్షసాధింపు చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ డి.ఇ.రమేష్, ఆర్పిల యూనియన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి మార్కస్ భాను, రాధిక, నాగమణి, రామాంజనమ్మ హసీనా, స్వప్న, రమణమ్మ, అయిషాలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌ని ఆహ్వానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం, గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగారావాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లలో భాగంగా పలు అంశాలపై కలెక్టరుకి ఆహ్వాన పత్రిక అందచేశారు.బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, పారిశుధ్య కార్మికుల సమస్య ఉందని, అదనంగా కార్మికులను కేటాయించాలని కోరారు.సురక్షితమైన తాగునీరు, కనీస అవసరాలకు నీటిసమస్య ఉందని, నీటి సమస్య పరిష్కారం చేయాలని కలెక్టర్‌కి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు. ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపిన సమస్యలపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ స్పందించి గూగూడుకు వెళ్లి స్వయంగా పరిశీలించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

టీడీపీ వేధింపులు తాళలేక మిడ్ డే మీల్స్ కార్మికురాలు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-ఉరవకొండ : తెలుగు దేశం పార్టీ నాయకులు వేధింపులు తాళలేక మిడ్ డే మీల్స్ కార్మికురాలు సుంకమ్మ ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండల పరిధిలోని చాయాపురంలో గురువారం చోటు చేసుకుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి మిడ్ డే మిల్స్ కార్మికురాలు సుంకమ్మపై ప్రతిరోజు దౌర్జన్యంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మనస్థాపానికి గురై టిడిపి నాయకుల వేధింపులు తాగలేక పాఠశాల ప్రాంగణంలో వంటగదిలో పురుగుల మందు సేవించి ఆత్మ హత్యాయత్నంకు పాల్పడింది.ఈ ఘటన తెలుసుకున్న బంధువులు హుటా హుటీన గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

వేధింపులకు పాల్పడిన టిడిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి

మిడ్ డే మిల్స్ కార్మికురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడానికి కారకమైన టిడిపి నాయకులను కఠినంగా శిక్షించాలని వజ్రకరూరు సిపిఎం మండల కన్వీనర్ విరుపాక్షి డిమాండ్ చేశారు.చికిత్స పొందుతున్న సుంకమ్మను పరామర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికులపై ఇష్టానుసారంగా దాడులు చేస్తున్న పాలకులు మాత్రం నిర్లక్ష్యంగా ఉండడం సమంజసం కాదన్నారు. దాడులకు పాల్పడే వారిని అదుపు చేయకపోతే పార్టీకే నష్టం వాటిల్లుతుందని గుర్తు చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు.

సదరం సర్టిఫికెట్ స్లాట్‌కు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణం లోని సచివాలయంలో టీడీపీ నాయకులు సచివాలయానికి వెళ్లి దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు పొందేందుకు 2024 జులై, ఆగస్టు,సెప్టెంబర్‌నెలలకు సంబందించిన స్లాట్లను ప్రభుత్వం విడుదల చేసింది.నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చునాని పింఛన్లు అర్హత దరఖాస్తు చేసుకోవడానికి, దివ్యాంగుల పింఛన్లు రూ.6 వేలు లబ్ధి పొందడానికి,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందటానికి వికలాంగత్వ సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. అదే విధంగా చెరువు రోడ్ తదితర కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ శానిటేషన్ సమస్యలను, కోనా పురం గ్రామంలో త్రాగునీటి సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పెనుకొండ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, టీడీపీ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, వార్డు ఇన్‌చార్జిలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణం లోని రాజీవ్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల నందు అతిసార వ్యాధి మరియు సీజనల్ వ్యాధుల పైన అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు అతిసార వ్యాధులు మరియు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది తెలియచేసారు. ముఖ్యంగా చేతులు శుభ్రం చేసుకోవడం గురించి మరియు పరిసరాల శుభ్రం చేసుకోవడం గురించి తెలియచేసారు. ఎవరికైనా అతిసారా వ్యాధి వచ్చిన యడల వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి చైత్ర, ఏఎన్ఎం బి.శాంత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఉపాధ్యాయులు నాగరాజు,నిర్మలాదేవి,ఈశ్వరప్ప, శకుంతల మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఆగళి : మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో ఈనెల 7న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా చీపులేటి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీలో 2000 మంది పనిచేయడానికి అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఈ ఫ్యాక్టరీ లో పని చేయడానికి ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతులు జాబ్ మేళాలో పాల్గొనాలని తెలిపారు. ఎనిమిదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన యువతులకు ఈ ఫ్యాక్టరీలో పని చేయడానికి అర్హతగా పేర్కొన్నారు. గార్మెంట్స్ లో పనిచేసిన అనుభవం ఉన్నవారికి నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అనుభవం లేని వారికి శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు అన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి ఉమేష్ కోరారు.

సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: సీజనల్ వ్యాధులు రాకుండా డాక్టర్లు వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలని సత్యసాయి జిల్లా వైద్యాధికారి మంజు వాణి, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తచెరువు మండలంలో అతిసారా వ్యాధి వ్యాపించడంతో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు రావడంతో డాక్టర్లు చికిత్సలు అందిస్తుండగా వారు గురువారం పరిశీలించారు. రోగులను పరామర్శించి వారి యొక్క ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున అతిసారం వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, వ్యాధులు అధికంగా వ్యాపిస్తాయని, వీటిపైన తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి చికిత్సలు అందించాలన్నారు. కొత్త చెరువులోనే కమ్మ పాలెం లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వారు పరిశీలించారు. మండల వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, వైద్య శిబిరాలు నిర్వహించాలని వారు సూచించారు. ఈ ఆస్పత్రి సిహెచ్ సి స్థాయికి పెరిగినందున రోగులు అధికంగా వస్తున్నారని, కావున మండలములో మరొక పిహెచ్ సి ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అశ్వత్ నారాయణ, భార్గవ్, జాన్ వెస్లీ, సునీల్ ,తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: మండలంలోని గొల్లపల్లికి చెందిన వైసీపీ నాయకుడు జనార్ధన్ రెడ్డి(49) గురువారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకుని గొల్లపల్లి కి చేరుకుని మృతదేహం వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ,మండల అధ్యక్షుడు గీత రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్, సింగల్ విండో అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ మల్లికార్జున, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగ్గురు బిడ్డలకు జన్మనిచ్చి తల్లి మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: మండలం మోటువారిపల్లికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు సుబ్బరాయుడు కోడలు వెన్నెల (25) ముగ్గురు బిడ్డలకు జన్మనిచ్చి బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మరణించారు. గురువారం ఈ విషయం తెలుసుకున్న మంత్రి సవిత గ్రామానికి వెళ్లి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వెన్నెల 5 రోజుల క్రితం ఇద్దరు మగపిల్లలు, ఒకఆడబిడ్డకు జన్మనిచ్చారు. అనంత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. పిల్లలు క్షేమంగా ఉన్నారు. కాగా తల్లి మృతితో, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం అవసరం

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కుల్లాయిప్ప నాయక్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలలో సందర్శించిన జిల్లా వైద్య సిబ్బంది డయేరియా అతిసార వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాల పిల్లల్లో అతి సార వ్యాధి లక్షణాల చికిత్స గురించి వివరించారు . అతి సార వ్యాధి వ్యాపించకుండా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత సురక్షితమైన త్రాగునీరు యొక్క ప్రాధాన్యతను తెలిపారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే ప్రతి వారము డ్రైడే పాటించి నీటి నిల్వలను లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులలో ప్రధానంగా మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్ తదితర జ్వరాలు వ్యాపించే అవకాశం ఉందన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. త్రాగునీటిని వేడి చేసి తెల్లారిన నీటిని తాగాలన్నారు. ఈ సందర్భంగా 12 చోట్ల నీటి నమూనాలను సేకరించి పరీక్షించడం జరుగుతుందన్నారు. జ్వరం లక్షణాలు అతిసార వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య చికిత్సలు చేయించుకోవాలన్నారు. వైద్యాధికారి ముని చంద్రిక, సామాజిక ఆరోగ్య కార్యకర్త నగేష్, మున్సిపాలిటీ ఏఈల స్వాతి, అశోక్, రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు గురువారం ఆ శాఖ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, (1897 జూలై 4 - 1924 మే 7) వరకు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి. ' ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి,, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు అంటూ కొనియాడారు. గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గురువారం మన్యం

వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సబ్ కలెక్టర్ అపూర్వభారత్ నివాళులర్పించారు. అనంతరం పెనుకొండలో సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ,మరియు వారి బృందం, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బుక్కపట్నం: బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన నేటి తరం యువతకు ఆదర్శప్రాయుడని సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మక్బుల్ భాషా తెలిపారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ స్థాపన కోసం అల్లూరి సీతారామరాజు చూపిన బాట నేటి తరం యువతకు ఆదర్శమని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరం యువతకు ఆదర్శమని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఓబులేసు, శ్రీనివాసులు, రాజామహమ్మద్, దస్తగిరి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోహన రంగా 77వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు బెజవాడ బొబ్బిలి గా పేరుగాంచిన వంగవీటి మోహన రంగా యొక్క 77వ జయంతి వేడుకలు గురువారం బలిజ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. అతి తక్కువ వయసులోనే ప్రజా నాయకుడిగా పేరుగాంచి, బలహీన వర్గాల ప్రజల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, దుండగుల చేతిలో దారుణ హత్యకు గురైన నిజమైన ప్రజా నాయకుడు వంగవీటి మోహనరంగా అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకుడు వెంకటరాముడు, రాజ్యలక్ష్మి, మోహన్, కైవరం ట్రస్ట్ మెంబెర్ రవిశంకర్, జగదీష్, పార్థసారథి, ఆకుల ఉమేష్, నాగరాజు, ఆది, నాగభూషణం, చంద్ర, మంజు, ఎక్బల్ తదితరులు పాల్గొన్నారు.

7న మాదిగల మహా జాతరను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కూడేరు : మాదిగల మహా జాతరను 30 ఏళ్ల ఉద్యమాలతో అడుగు పెడుతున్న సందర్భంగా మాదిగలు, ఉప కులాలు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో ఈదురిముడి గ్రామంలో జరుగు మహా మాదిగల జాతరను విజయవంతం చేయాలని కూడేరు నందు గురువారం కరపత్రాలు విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించినప్పటి నుండి మాదిగలు సాధించినటువంటి ప్రగతి జరగబోవు భవిష్యత్ కార్యాచరణను అనుసరించి మాదిగలు అన్ని రంగాల్లో విద్య వైద్యం రాజకీయ సంక్షేమం గురించి తెలియపరుస్తూ, మాదిగలు మాది ఉపకులాలపై జరుగుతున్న దాడులు పైన చర్చించుకోవడానికి ఈ మాదిగల జనజాతరను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందినివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న, ఎమ్మార్పీఎస్, రామాంజనేయులు, బాలకృష్ణ, మురళి, ఓబన్న, రాజు, సుబ్బరాయుడు, రమణ, నాగరాజు, ధనుంజయ, వెంకటేశులు, వీహెచ్పీఎస్ నాయకులు వెంకటేశులు, కిరణ్, వెంకటేశులు, సంగప్ప రాజు, రమణ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను మహావృక్షాలుగా చేయాలి- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: నాటిన మొక్కలను మహా వృక్షాలను చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ముందు భాగంలో జిల్లాకలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని, ప్రతిరోజు తప్పనిసరిగా నీరు పోసి పెంచి పెద్ద చేయాలన్నారు. మొక్కలను నాటిన అనంతరం వాటిని సంరక్షిస్తామని ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, ఆర్డిఓ జి.వెంకటేష్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, హార్టికల్చర్ ఏడి శ్రీలక్ష్మి, తదితరులు మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరోగ్యంపై విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: ఆరోగ్యంపై విద్యారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీహెచ్ఓ శివప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో స్టాప్ డయోరియా క్యాంపెయిన్ సందర్భంగా విద్యార్థులకు విరేచనాలు ముందస్తు జాగ్రత్తలతోపాటు చేతులు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, బహిరంగ ప్రాంతాల్లో అమ్మే ఈగలు వాలిన ఆహార పదార్థాలు కొనుక్కుని తినరాదన్నారు. వేడిచేసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యమంలో సీహెచ్ఓ శివప్రసాద్, వార్డెన్ గోవింద రెడ్డి, సూపర్వైజర్ అరుణ, ఏఎన్ఎంలు లీలావతి, ఆశా కార్యకర్తలు గాయత్రి, అరుణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గం నియోజకవర్గం ఐదు మండలాల పశు సమర్థత శాఖ లోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఆ శాఖ అధికారులు వినతిపత్రం అందజేశారు. గురువారం డాక్టర్ శ్రీనివాస్‌గుప్తా, రాధిక, రమేష్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలను నిర్ణయించారు. స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బందిని పశుసంవర్ధక భవనాలను పరిశీలించి పరిష్కరించాలనిఆదేశాలు జారీ చేశారు.

క్షయవ్యాధి నిర్మూలనకు డిసిజి టీకా

విశాలాంధ్ర-గుడిబండ : క్షయవాది నివారణ కోసం ప్రతి ఒక్కరు బీసీజి టీకాను తప్పనిసరిగా చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ సౌందర్య పీహెచ్ఎన్ సుధారాణి పేర్కొన్నారు. గురువారం మండల వ్యాప్తంగా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఆరోగ్య సిబ్బంది వృద్ధులకు బీసీజి టీకాల పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్య వయస్సులో టీకాలు వేయడం వల్ల ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు వీడు ఉంటుందన్నారు. ఉదయపు వయసులో క్షయ వ్యాధితో పాటు బీపీ షుగర్ వంటి ఇతరత్రా రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 45 ఏళ్ల పైబడిన వారితోపాటు 65 ఏళ్ల లోపు వయస్సు గల ప్రతి ఒక్కరూ కూడా టీకాలు వేయించుకోవాలని తెలిపారు.